## క్లుప్తంగా

### నేడు విద్యుత్ బంద్

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలోని అన్ని సబ్ స్టేషన్ పరిధిలో శనివారం విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని ఏఈ షఫీ తెలిపారు. పెనగలూరు, కొండూరు, బెస్తపల్లి, టి.బలిజపల్లి సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

### ఐఎన్‌టీఎస్‌ఓలో విద్యార్థిని ప్రతిభ

లక్కిరెడ్డిపల్లె : మదనపల్లి రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని ఐఎన్‌టీఎస్‌ఓ (ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్) ఫలితాలలో లక్కిరెడ్డిపల్లె టౌన్ వాసి రహంతుల్లా మనువరాలు ఎస్.ఆయేషా ఫసిహ మొదటి బహుమతి సాధించగా పాఠశాల ప్రిన్సిపాల్ బహుమతిని అందజేశారు. బహుమతులు, పతకాలు సాధించిన విద్యార్థులను చైతన్య పాఠశాలల ఏజీఎం రమణ, ప్రాంతీయ సంచాలకులు మహబూబ్ బాషాలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రతాప్, అకాడమిక్ డీన్ సురేష్, ప్రైమరీ ఇన్‌చార్జ్ ప్రమీల, అకాడమిక్ కో–ఆర్డినేటర్ కుటుంబరావు, ఏఓ రామనాథరెడ్డి, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి


రెడ్డెప్పరెడ్డి, వైఎస్సార్ టీఏ జిల్లా అధ్యక్షులు

రాయచోటి టౌన్ : ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్‌టీఏ అధ్యక్షులు రెడ్డెప్పరెడ్డి తెలిపారు. ఎన్నికల డ్యూటీ చేసే ఉపాధ్యాయులు ఎలక్షన్ డ్యూటీ ఆర్డర్ ఫారం జిరాక్స్, ఫారం నంబర్ 12, ఓటర్ కార్డు జిరాక్స్ ఓటు ఉన్న ప్రాంతానికి చెందిన మండల తహసీల్దార్ కార్యాలయంలో కానీ నియోజకవర్గ తహసీల్దార్ కార్యాలయంలో కానీ ఈనెల 14వ తేదీలోపు అందజేస్తే వారు ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు వేసే అవకాశం కల్పిస్తారని చెప్పారు. డ్యూటీకి వెళ్లే ఉపాధ్యాయులు అందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


### నీటి సమస్యను రాజకీయం చేయవద్దు

- మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ఆవుల నాగలక్ష్మి


మాట్లాడుతున్న ఎంపీపీ నాగశ్రీలక్ష్మి

సంబేపల్లె : మండలంలోని గ్రామాల్లో నెలకొన్న తాగునీటి సమస్యలను రాజకీయం చేయవద్దని ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. తాగునీటి సమస్యలకు రాజకీయ రంగు పులమకుండా సంఘటితంగా నీటి సమస్య పరిష్కరించాలని అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. గ్రామీణ నీటి సరఫరా అధికారి హరినాథరెడ్డి మాట్లాడుతూ నీటి సమస్య పరిష్కారానికి ఎన్నికల కోడ్ అడ్డుకాదని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా కొత్తబోర్ల మరమ్మతులు, చేతిపంపుల మరమ్మతులు అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే కొన్ని పనుల మంజూరునకు ఉన్నతాధికారులకు నివేదికలు పంపామన్నారు. ఒకట్రెండు రోజుల్లో అనుమతులు వస్తాయన్నారు. ప్రతి వ్యక్తికి బోరుద్వారా అయితే 55 లీటర్లు, ట్యాంకర్ల ద్వారా అయితే 15 లీటర్ల నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. నీటి సమస్యపై ఉదాసీనత ప్రదర్శించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నీటిని వృథా చేసే వారిపై క్రిమినల్ కేసులు పెట్టడమే కాకుండా జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిర్మలాకుమారి, మండల ఉపాధ్యక్షుడు రవి మోహన్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు చిదంబర్ రెడ్డి, రామచంద్రమోహన్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

### వైభవంగా విగ్రహ ప్రతిష్ట


విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట చేసిన దృశ్యం

సిద్దవటం : మండలంలోని టక్కోలి ఎస్సీ కాలనీ గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో శుక్రవారం సీతా, రామ, లక్ష్మణ, హనుమంత స్వాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుడు నాగరాజశర్మ మాట్లాడుతూ నూతన ఆలయంలో ధ్వజ స్తంభం, సీతా, రామ, లక్ష్మణ, హనుమద్ స్వామిల విగ్రహాలకు వేద మంత్రాలతో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించామన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశామన్నారు. భక్తులు కాయాకర్పూరాలు సమర్పించి పూజలు చేసి తీర్థ ప్రసాదాలను స్వీకరించారన్నారు. అనంతరం గ్రామ పెద్దల సమక్షంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# విశ్వసనీయతకే ఓటు వేయండి

- వెన్నుపోటు రాజకీయాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్
- రాళ్లచెరువు పంచాయతీలో ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం
- ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు


మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, నాయకులు

ఓబులవారిపల్లె : ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు పాలన సాగించి విశ్వసనీయతకు నిదర్శనంగా నిలిచిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం రాళ్లచెరువుపల్లె పంచాయతీలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కొరముట్ల, ఏపీటీడీసీ డైరెక్టర్ వి.సాయికిషోర్‌రెడ్డి నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రచారానికి వచ్చిన నాయకులకు గ్రామస్తులు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. మహిళలు, పిల్లలు, పెద్దలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ప్రభుత్వ విప్ కొరముట్ల మాట్లాడుతూ గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రజలకు చేయగలినటువంటివి పథకాలే ప్రకటించి చెప్పినటువంటివే కాకకుండా చెప్పనటువంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశారన్నారు. ప్రజా సంకల్పయాత్రలో ప్రజల కష్టాలను చూసి నవరత్నాలు ప్రకటించి అమలు చేశారని అన్నారు. విశ్వసనీయత అంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. చంద్రబాబునాయుడు 2014 సంవత్సరంలో అధికారంలో ఎలాగైన రావాలని ఆచరణకు సాధ్యం కానటువంటి హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక ఒక్కటి కూడ అమలు చేయలేదని విమర్శించారు.

**వైఎస్ జగన్‌ను ఎదుర్కొనే దమ్ము...**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఒంటరిగా ఎదుర్కొనే దమ్ము చంద్రబాబునాయుడుకి లేదని ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు ఉద్ఘాటించారు. ఎన్నికల్లో అభ్యర్థులు లేక పొత్తుల కోసం తెరదీసి, బీజేపీ, తోక పార్టీ జనసేనతో అంటగగుతున్నారన్నారు. ఎంతమంది కలిసి వచ్చినా గెలుపు వైఎస్సార్‌సీపీదేనని ధీమా వ్యక్తం చేశారు. వెన్నుపోటు రాజకీయాలు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. బిడ్డనిచ్చిన మామను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు ప్రజలను మోసగించడం లెక్క కాదంటూ చెప్పారు. చంద్రబాబు గ్యారెంటీలను నమ్మి మోసపోయే స్థితిలో ప్రజలు లేరని, ఈ ఎన్నికల్లో ప్రజలు చంద్రబాబు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని అభిప్రాయపడ్డారు. అనంతరం సాయికిషోర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో నియోజవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. తాగునీటికి ఎక్కడ ఇబ్బందులు లేకుండా చేశామని, దశాబ్దాలుగా పక్కా రోడ్లకు నోచుకోని గ్రామాలలో సీసీ రోడ్లు వేయించామని వైకోట గ్రామంలో చెరువుకాలువకు రక్షణగోడ నిర్మాణానికి రూ.400 కోట్ల పనులు చేయిస్తున్నామన్నారు. మంగంపేట మూడు గ్రామాలకు పునరావాసం తల్లెంవారిపల్లెలో ఉన్నత పాఠశాల, ఏపీఎండీసీ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం, ట్యాబ్‌లు, మినరల్ వాటర్ ప్లాంట్‌లు, మెరుగైన విద్యుత్‌కు సబ్‌స్టేషన్‌లు ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని అన్నారు. జిల్లా వ్యవసాయ మండలి సలహా అధ్యక్షులు పంజం సుకుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఐదవ సారి కొరముట్ల శ్రీనివాసులు పోటీ చేయబోతున్నారని అత్యధిక మెజార్టీతో గెలుపొందడం తథ్యమని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి సీడీ నాగేంద్ర, రాష్ట్ర నాయకులు ముప్పల హేమన్‌వర్మ, వైస్ ఎంపీపీ గుడ్డురు గౌరిశంకర్‌రాజు, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ నాయకులు అక్కిరెడ్డి మధురెడ్డి, ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, డీఆర్‌సీసీయూ సభ్యుడు భరత్‌కుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ జి.సుధాకర్‌రాజు, సీనియర్ నాయకులు కొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచ్‌లు జరుగు నారాయణరెడ్డి, పోలి పాపిరెడ్డి, మళ్లెం ఈశ్వరయ్య, ఆళ్ల ఈశ్వరయ్య, మాజీ సర్పంచ్‌లు సుబ్రమణ్యం రెడ్డి, ముక్కా రమేష్ కుమార్ రెడ్డి, పిచ్చన్న ఉప సర్పంచ్ ముక్కా రూపేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ రోహిణికుమార్‌రెడ్డి, పైడి గిరినాయుడు, రమేష్‌రాజు, దుర్గప్రసాద్, కోఆప్షన్ మెంబర్ షేక్ మౌలాన, జేసీఎస్ కన్వీనర్ అమరేశ్వర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### చలివేంద్రం ఏర్పాటు


చల్లటి నీరు అందిస్తున్న గాలివీటి కుటుంబ సభ్యులు

వీరబల్లె (రాయచోటి టౌన్) : వేసవిలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందని దీంతో వివిధ రకాల పనుల కోసం మండల కేంద్రానికి వచ్చే వారి దాహార్తి తీర్చేందుకు ఈ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు గాలివీటి విజయసాగర్‌రెడ్డి (మదన్‌రెడ్డి) తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథరెడ్డి కలసి చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### వలంటీర్ల రాజీనామా

నందలూరు(రాజంపేట) : మండలంలోని ఆడపూరు, పొత్తపి గ్రామ సచివాలయాలలో వలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న ఆడపూరు వలంటీరు షేక్ యాసిన్, పొత్తపి వలంటీరు గానుకపెంట సంతోష్ కుమార్‌లు తమ వ్యక్తిగత కారణాలతో శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సతీష్‌కుమార్‌కు అందజేశారు. కాగా వలంటీర్ల రాజీనామాలను ఆమోదించినట్టు ఆయన పేర్కొన్నారు. వలంటీర్ల వద్ద ఉన్న సెల్‌ఫోన్, బయోమెట్రిక్ డివైజ్‌లు, క్లస్టర్ రికార్డులను ఆడపూరు, పొత్తపి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాలని తెలిపామన్నారు.

## బాబు మాటలు నమ్మితే 'అంధకారమే'

- సంక్షేమ ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి
- ఎన్నికల ప్రచారంలో ఆకేపాటి తనయుడు భరత్‌రెడ్డి


దేగనవాండ్లపల్లిలో ఎన్నికల ప్రచారంలో ఆకేపాటి భరత్‌రెడ్డి

సిద్దవటం : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అంటూ బూటకపు మాటలను నమ్మితే భవిష్యత్ అంధకారమే అవుతుందని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథరెడ్డి తనయుడు ఆకేపాటి భరత్‌రెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని లింగంపల్లె, కడపాయపల్లె, మంగనవాండ్లపల్లె, దేగనవాండ్లపల్లె, ఖాజీపల్లె, టక్కోలి గ్రామాల్లో శుక్రవారం ఆయన స్థానిక వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ప్రతి గడపకు వెళ్లి కరపత్రాలను అందిస్తూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని, మిథున్‌రెడ్డిలను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా భరత్‌రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజలను చంద్రబాబు మభ్యపెట్టేందుకు వస్తున్నారని ఆయనకు ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. అధికారం కోసం చంద్రబాబు అడ్డదార్లు తొక్కుతూ మోసానికి పాల్పడుతున్నారన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వనర్ నీలకంఠారెడ్డి, యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, ఉప మండలాధ్యక్షుడు నారపురెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీలు చంద్రశేఖర్‌రెడ్డి, శివయ్య, పార్టీ నాయకులు కె.వి. సుబ్బయ్య, పి.శివారెడ్డి, శివరామిరెడ్డి, నాగరాజశర్మ, సింగం క్రిష్టారెడ్డి, ఎస్. శ్రీనివాసులరెడ్డి, కె.వి. సుబ్బయ్య, నాయూబ్ రసూల్, శోభన్‌రెడ్డి, వల్లిచాన్, గోపాలస్వామి, నిమ్మకాయల ప్రసాద్‌రెడ్డి, కె.వి.సుబ్బారెడ్డి, రావుల సుబ్బారెడ్డి, క్రిష్ణచైతన్య, హిదయతుల్లా, ఎల్లారెడ్డి, భక్తుడు, టి.వెంకటసుబ్బారెడ్డి, మేకల చంద్రఓబుల్‌రెడ్డి, ఆదిరెడ్డి, ఉమా, నేకనాపురం సుబ్బారెడ్డి, ఉదయ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అక్రమ బోరు సీజ్

గుర్రంకొండ : తాగునీటి బోరుకు దగ్గరలో అక్రమంగా వేసిన వ్యవసాయ బోరును అధికారులు సీజ్ చేశారు. ఈ సంఘటన మండలంలోని టి.రాచపల్లె పంచాయతీ ఎగువబురుజుపల్లెలో చోటు చేసుకుంది. జేసీ ఆదేశాలకు శుక్రవారం తహసీల్దార్ శ్రీనాథ్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం గ్రామానికి చేరుకొన్నారు. దళితవాడకు దగ్గరలో వ్యవసాయ పొలం ఉన్న బోరుకు ముందుగా విద్యుత్ కనెక్షన్‌ను తొలగించారు.

### 364 మందికి వైద్యపరీక్షలు

పీలేరు రూరల్ : మండలంలోని రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 364 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు డాక్టర్ పి. సతీష్‌కుమార్, డాక్టర్ బి. శ్రీనివాస్‌నాయక్ తెలిపారు. పలువురికి రక్తపోటు చెకప్, షుగర్, మలేరియా, డెంగీకి సంబంధించి రక్తపరీక్షలు, కంటి పరీక్షలు చేసినట్లు తెలిపారు. ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వైద్యులు తెలిపారు.

## వైఎస్సార్‌సీపీలోకి టీడీపీ కాపు, బీసీ వర్గీయులు!


ఎంపీపీ మేడాను కలిసిన టీడీపీ వర్గీయులు

నందలూరు(రాజంపేట) : మండలంలోని కుంపిణీపురం, మిద్దెల, నూకినేనిపల్లెకు చెందిన తెలుగుదేశం కాపు, బీసీ వర్గీయులు వైఎస్సార్‌సీపీలోకి చేరడానికి సిద్ధమయ్యారు. ఈ మేరకు చెన్నయ్యగారిపల్లెలోని మేడా భవన్‌లో శుక్రవారం టీడీపీ చెందిన కాపు, బీసీ వర్గీయులకు సంబంధించి ముఖ్య నాయకులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగేలా చేసిన సంక్షేమ కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలను ముమ్మరంగా ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ సంక్షేమ ఫలాలు అందుకున్న వారిలో టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కుటుంబాలు అధికంగా ఉన్నాయన్నారు. వైఎస్సార్‌సీపీలో చేసిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్శితులై వైఎస్సార్‌సీపీలో చేరేందుకు సానుకూలత వ్యక్తం చేశారన్నారు. ఎంపీ అభ్యర్థి పీవీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డిలను అత్యధిక మెజార్టీలతో గెలిపించాలని కోరామన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థి స్థానికేతరుడనే విషయాన్ని ఓటర్లు గుర్తించుకోవాలన్నారు. కాగా వైఎస్సార్‌సీపీ నేతలు మోదుగల చంద్రశేఖర్, చింతకాయల నరసయ్య, మేడా రాజా, కడప రమణయ్యల ఆధ్వర్యంలో ఎంపీపీ మేడా విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ, జనసేనలకు చెందిన కాపు, బీసీ వర్గీయులతో భేటి అయ్యారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల నాయకులు చాపల పాపయ్య, చింతకాయల పుల్లయ్య, పల్లెపాటి నసయ్య, చాపల చిన్నబ్బాయి, చింతకాయల పెంచలయ్యతో 60 కుటుంబాలకు చెందిన వారు పాల్గొన్నారు.

## సంక్షేమాభివృద్ధే జగన్ లక్ష్యం


సంక్షేమ లబ్ధి వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్సార్‌సీపీ కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి

చిట్వేలి : సంక్షేమాభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ లక్ష్యమని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మాలేమార్పురం పంచాయతీలోని హరిజనవాడ, అరుంధతివాడలలో జగనన్న ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమం, అభివృద్ధి పనులను, ఇంటింటికి జరిగిన లబ్ధిని వివరిస్తూ ప్రచారం సాగించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్ రెడ్డిని, రైల్వేకోడూరు అభ్యర్థి కొరముట్ల శ్రీనివాసులను అత్యధిక మెజార్టీతో గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరలా ముఖ్యమంత్రి అయ్యే విధంగా ఆశీర్వదించాలని కన్వీనర్ శ్రీనివాసులురెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజలను అభ్యర్థించారు. అలాగే మధ్యాహ్నం నుంచి ఈడిగపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను ఆప్యాయంగా పలుకరిస్తూ జగనన్న పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని వివరిస్తూ నిరంతరాయంగా సంక్షేమం, పేదల ఆర్థికాభివృద్ధి జరగాలంటే మళ్లీ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చిట్వేలి ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటరమణ, కార్పొరేషన్ డైరెక్టర్ గుంటి వేదవ్యాస్, గ్రామ సర్పంచ్ ఈశ్వరయ్య, ఎస్సీసెల్ కార్యదర్శి మంద నాగేశ్వర్, భాస్కర్ రెడ్డి, హజరత్ రెడ్డి, ఎంపీటీసీలు గుండయ్య, చెంగల్ రాయులు, రాముడు, లింగం పద్మాకర్, శ్రీనివాసులు, సుధా, నవీన్, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే మా అభిమతం


బోరెడ్డిగారిపల్లెలో ఎన్నికల ప్రచారంలో మహిళలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

- ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ఆశీర్వదించండి
- ఇంటింటి ప్రచారానికి అపూర్వ స్పందన
- చంద్రబాబు మాటలు నమ్మి మోసపోవద్దు
- ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలన్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు : సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని మరోమారు ఆశీర్వదించాలని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని తలముడిపి, పందికుంట, కొర్లకుంట, బోరెడ్డిగారిపల్లె, పూలుకంట గ్రామాలలో మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తూ ప్రభుత్వ పథకాలను వివరించారు. మాట్లాడుతూ సంక్షేమ రథ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోమారు పట్టం కట్టాలన్నారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం చంద్రబాబు ప్రజలకు హామీగుప్పిస్తున్నాడని, కానీ వాటిని ససేమిరా అమలు చేయడన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని, ప్రతిపక్షాల అబద్ధపు వాగ్దానాలను ప్రజలు నమ్మి మోసపోవద్దని చెప్పారు. కరోనా సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందని, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఎక్కడికెళ్లారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. కరోనాలోనూ ప్రజలకు సంక్షేమం అందించామన్నారు. గాలివీడు మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించామని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆవుల నాగభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్ మొహిద్దిన్, సర్పంచ్‌లు జ్యోతమ్మ, చెన్నకేశవరెడ్డి, ఉమాపతిరెడ్డి, హనుమాన్‌నాయక్, నారాయణ, మాజీ సర్పంచ్ హరినాథరెడ్డి, ఎంపీటీసీ గడ్డం చంద్రప్రకాష్‌రెడ్డి, అమానుల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు గుమ్మా అమర్‌నాథరెడ్డి, భానుమూర్తిరెడ్డి, ఉప సర్పంచ్ మన్సూర్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్‌రఫీ, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలిచిన పాఠశాలలు


వి.కార్తీక్ సాయి, ఎంపీసీ (974)


నాగేంద్రబాబు, ఎంపీసీ (970)


సాయిశ్వేత ఎంపీసీ (968)


విద్యాసోహిత, ఎంపీసీ, (960)


కె.రామ్‌చరణ్ తేజ, ఎంపీసీ (930)


లిఖితారెడ్డి ఎంపీసీ (954)


ఎస్.జాస్మిన్, బైపీసీ (911)

చిన్నమండెం : ఏపీ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు మెరుగైన ఫలితాలతో మెరిసినట్లు ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు. సెకండియర్ ఎంపీసీలో కె.నాగేంద్రబాబు 970/1000, విద్యాసోహిత 960/1000, బైపీసీలో ఫర్హా 946/1000 మార్కులు సాధించారు. అలాగే ఫస్టియర్ ఫలితాలలో ఎంపీసీలో గీతాంజలి 452/470 మార్కులు సాధించారు. ఫస్టియర్ ఫలితాలలో 130 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందులో 99 మంది ఉత్తీర్ణత సాధించగా సెకండియర్‌లో 104 మంది పరీక్షలు రాయగా 94 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ చెప్పారు. అదే విధంగా కస్తూర్బా గురుకుల విద్యార్థులు వందకు వంద శాతం ఫలితాలు సాధించారు. కేజీబీవీ సెకండియర్ ఫలితాలలో 765/1000 మార్కులు సాధించగా, ఫస్టియర్‌లో సి.నాగామృత 400/475 మార్కులు సాధించారు.

**ఆదర్శ కళాశాల విద్యార్థులు టాపర్**

రామాపురం : మండలంలో ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో మొదటి, ద్వితీయ సంవత్సరంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మండలం టాపర్‌గా కార్తీక్ సాయి 974 మార్కులు సాధించగా, బైపీసీలో ఎస్.కదిరున్ 939 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. మొదటి సంవత్సరంలో ఇంటర్మీడియట్‌లో 214 మంది పరీక్షలు రాయగా అందులో 83 మంది ఉత్తీర్ణతను సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 167 మందికి గాను 68 మంది ఉత్తీర్ణత సాధించారు. కళాశాల వారిగా ఏపీ మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం 68 మంది పరీక్షలు రాయగా 41 మంది, ద్వితీయ సంవత్సరంలో 61 మందికి గాను 41 మంది ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా బాలికల పాఠశాలలో మొదటి సంవత్సరం 31 మందికి 25 మంది, ద్వితీయ సంవత్సరంలో 21 మందికి 19 మంది ఉత్తీర్ణత సాధించారు. ఏపీ గురుకుల పాఠశాలలో మొదటి సంవత్సరం 32 మందికి 17 మంది, ద్వితీయ సంవత్సరంలో 17 మందికి 9 మంది ఉత్తీర్ణత సాధించారు.

**ఇంటర్ పరీక్షల్లో 62 శాతం ఉత్తీర్ణత**

ఓబులవారిపల్లె : ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చిన్నఓరంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 62 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు శుక్రవారం ప్రిన్సిపల్ హరిత పేర్కొన్నారు. పాఠశాలలో బైపీసీ నుంచి ఎస్.జాస్మిన్ 1000 మార్కులకు 911 సాధించి కాలేజి టాపర్‌గా నిలిచిందన్నారు. ఎంపీసీలో ఎ.ధనుష్ 802 మార్కులు, సీఈసీ ఎస్.లక్ష్మి 702 మార్కులు సాధించారని తెలిపారు. పాఠశాలలో మొత్తం 61 విద్యార్థులు పరీక్షలు రాయగా 38 మంది ఉత్తీర్ణులు అయ్యారన్నారు. ఇంప్రూవ్‌మెంట్, బ్యాక్‌లాగ్ ఉన్నవారు పరీక్షలు రాసేందుకు కాలేజిలో ఏప్రిల్ 22 తేదీలోపు ఫీజు చెల్లించాలని తెలిపారు. అలానే సంజీవపురం అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షల్లో 34 మంది పరీక్షలు రాయగా 18 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపల్ మన్సూర్ అలీ తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందులో 28 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. ఎంపీసీలో కె.రామ్‌చరణ్ తేజ 930 మార్కులు సాధించినట్లు చెప్పారు.

**ప్రతిభ చాటిన రాయచోటి విద్యార్థులు**

రాయచోటి టౌన్ : ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థులు జూనియర్, సీనియర్ ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ రేఖ తెలిపారు. శుక్రవారం వెలువడిన ఇంటర్ పరీక్ష ఫలితాలలో తమ కళాశాలలకు చెందిన విద్యార్థులు మంచి మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో ఎన్. హరిత 945, ఎస్. జిలానీ 926 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే బైపీసీ విభాగంలో ఎస్. అఫిఫా 904, సీఈసీ విభాగంలో టి.నాగమణి 843మార్కులు, అలాగే జూనియర్స్ విభాగంలో టి.హేమంత్ 434, జె. నిఖిల 426, జి.కీర్తి 425 మార్కులు, బైపీసీలో నజ్రిన్ అనే విద్యార్థిని 413మార్కులు సాధించినట్లు తెలిపారు.

**ఇంటర్‌లో మెరిసిన ఆణిముత్యాలు**

పుల్లంపేట : ఇంటర్మీడియేట్ ఫలితాల్లో పుల్లంపేట మండలంలోని ఎస్‌బీవీడీ సభా, ఆదర్శ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఎస్‌బీవీడీ సభా జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని లిఖితారెడ్డి 954 మార్కులు సాధించి పుల్లంపేట, ఓబులవారిపల్లె మండలాలకు టాపర్‌గా నిలిచింది. అలాగే ఆదర్శ కళాశాలకు చెందిన ఎల్. అరుణ బైపీసీలో 886 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరంలో త్రివేణి 435 మార్కులు సాధించింది. అధిక మార్కులు విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రిన్సిపల్స్ అభినందించారు. మండల స్థాయిలో ఇంటర్ మొదటి సంవత్సరం 69 శాతం, సెకండియర్ 75 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు.

**మోడల్ స్కూల్ విద్యార్థుల జయకేతనం**

సంబేపల్లె : ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో సంబేపల్లె మోడల్ స్కూల్ విద్యార్థులు జయకేతనం ఎగురవేశారని ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 88 శాతం, ద్వితీయ సంవత్సరంలో వందశాతం ఫలితాలు సాధించామన్నారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీకి చెందిన ఎస్.ఆయేషా 417 మార్కులు, బైపీసీలో పి.హరిప్రియ 352 మార్కులు సాధించినట్లు తెలిపారు. అలాగే ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎస్.షమీరా 866 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

**రాణించిన రాజంపేట విద్యార్థులు**

రాజంపేట టౌన్ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో రాజంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు రాణించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వీ.రమణరాజు విలేకరులకు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 88.4 శాతం, ప్రథమ సంవత్సరంలో 68.4 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. ఒకేషనల్ విభాగంలో ద్వితీయ సంవత్సరంలో 96 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే తమ కళాశాల అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. కాగా ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కె.సాయిశ్వేత 968 మార్కులు, బైపీసీ విభాగంలో వై.బాలు 888, సీఈసీలో పీ.రుహీన 881 మార్కులు, హెచ్ఈసీలో ఎం.రాధిక 737 మార్కులు సాధించి వారి గ్రూపులలో టాపర్స్‌గా నిలిచారన్నారు. ఒకేషనల్ విభాగంలో డీ.నిఖిలేశ్వరి సీఎస్ఈ విభాగంలో 955 మార్కులు, ఏఅండ్‌టీలో ఎస్.సాహుల్ 938 మార్కులు, ఎస్.హాసియా ఈటీ విభాగంలో 932 మార్కులు సాధించారన్నారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో కె.రవితేజ 423 మార్కులు, సీఈసీ గ్రూపులో గాయత్రి 437, హెచ్ఈసీలో టి.సంధ్య 447 మార్కులు, సీఎస్‌సీ విభాగంలో సీ.సింహాద్రి 430 మార్కులు సాధించారని తెలిపారు. అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ స్వీట్లు తినిపించి అభినందించారు.

**లక్కిరెడ్డిపల్లె విద్యార్థుల సత్తా**

లక్కిరెడ్డిపల్లె : మండలంలోని అంబేద్కర్ గురుకుల కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో టి.భార్గవి(ఎంపీసీ) – 908, శైలజ(బైపీసీ) 912, మొదటి సంవత్సరంలో శిరీష(ఎంపీసీ) 430, హర్షిత(బైపీసీ) 381, కల్యాణి(బైపీసీ) 381 మార్కులు సాధించి సత్తా చాటారు. కళాశాలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థినులకు ప్రిన్సిపల్ విజయ అభినందించారు. ఏ.పీ మోడల్ కళాశాలకు చెందిన మహాలక్ష్మి(బైపీసీ) 883, శ్రీదేవి(బైపీసీ) 822, చందు(సీఈసీ) 826 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివ శంకర్ రెడ్డి పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో 46 శాతం, ద్వితీయ సంవత్సరంలో 68 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. కస్తూర్బాగాంధీ కళాశాలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ నాగలక్ష్మి తెలియజేశారు.

**ప్రభుత్వ విద్యార్థుల ఉత్తమ ఫలితాలు**

నందలూరు(రాజంపేట) : ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం నుంచి మొత్తం 30 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 21 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సెకండ్ ఇయర్ హెచ్ఈసీ నుంచి పవన్ 879 మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. సెకండ్ ఇయర్ సీఈసీ నుంచి శివకీర్తి 836 మార్కులు, ఎంపీసీ నుంచి సాయి సుప్రజ 760 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా ఫస్ట్ ఇయర్ ఎంపీసీ నుంచి సాయి కీర్తన్ 424 మార్కులు, సీఈసీ నుంచి వై.సునీత 393 మార్కులు, బైపీసీ నుంచి ఆగ్నచక్రాంత 369 సాధించారని చెప్పారు.